# మనం

చిత్తూరు | తిరుపతి

శనివారం 29, మార్చి 2025

4 పేజీలు

### చిత్తూరులో మహాత్మా జ్యోతిరావు పులే బిసి భవన్ లో

# రూ.53 లక్షలతో నిర్మించిన అదనపు గదులను

**ప్రారంభించిన ఇంచార్జ్ మంత్రి . . పాల్గొన్న జిల్లా కలెక్టర్, చిత్తూరు ఎం ఎల్ ఏ**

**భారతదేశంలో బి సి ల సంక్షేమానికి మహాత్మా జ్యోతి రావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయం**

**బిసి ల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతూ ముందుండి నడిపిస్తున్న ముఖ్యమంత్రి**

**గత 9 నెలల కాలం లో చిత్తూరు డిపో కు 31 నూతన ఆర్ టి సి బస్సుల కేటాయింపు : రాష్ట్ర రవాణా శాఖ మంత్రి**

**సర్వాంగ సుందరంగా నిర్మాణం పూర్తయిన బిసి భవన్**

**బిసి భవన్ లో పలు సామాజిక కార్యక్రమాల నిర్వహణ: జిల్లా కలెక్టర్**

**రాష్ట్రంలో ప్రజల సంక్షేమం ఏకైక అజెండాగా ఏర్పడిన ఎన్డిఏ కూటమి ప్రభుత్వం**

**బిసి లకు వెన్నుదన్నుగా ప్రభుత్వం : చిత్తూరు ఎం ఎల్ ఏ**

(చిత్తూరు, మార్చి 28 మనం న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిసిల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతూ ముందుండి నడిపిస్తున్నారని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం చిత్తూరులో మహాత్మా జ్యోతి రావు పులే

బిసి భవన్ లో రూ.53 లక్షలతో నిర్మించిన అదనపు వసతి గృహాలను ఇంచార్జ్ మంత్రి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్ మోహన్ లతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహావిష్కరణ చేసి విభిన్న ప్రతిభావంతులైన బాల బాలికలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా సహాయక ఉపకరణాల పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో బిసి ల సంక్షేమానికి మహాత్మా జ్యోతి రావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని, వారి సేవలను నిరంతరం స్మరించుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో ఎన్డిఏ కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు బిసి లు తమ వంతు పాత్ర పోషించారని, వారికి ప్రభుత్వం ఎల్లపుడూ ఋణపడి ఉంటుందన్నారు. బిసి లంటే బ్యాక్ వార్డ్ కాస్ట్ గా కాకుండా బ్యాక్ బోన్ కాస్ట్ గా భావించి వారి అభివృద్ధిని ప్రభుత్వం ఎన్నడూ విస్మరించదన్నారు. నాలుగు సార్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేసిన నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా వాసి కావడం మన అదృష్టం అన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలో బిసిల అభివృద్ధికి బృహత్తర కార్యక్రమాలను చేపట్టుటకు సిద్ధంగా ఉన్నారని, ఇందులో భాగంగా రాష్ట్రంలో మరే జిల్లాలో లేని విధంగా గతంలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో 2017 సం.లో మంజూరైన బిసి భవన్ ను సకల సౌకర్యాలతో, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. బిసి ల జీవనోపాధులను మెరుగపరచడానికి వ్యవసాయ, పశు పోషణ, మొదలైన రంగాల ద్వారా పూర్తి సహకారం అందిస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ.4,000 లు పెన్షన్ పంపిణీ చేసి శభాస్ అనిపించుకున్నారన్నారు. మహిళలకు సహాయంగా వారికి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏటా ఉచితంగా మూడు సిలిండర్ల పంపిణీ కార్యక్రమం చేపట్టి విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన 9 నెలల కాలంలో

3 లో



## భక్తులకు హారన్స్ తో శబ్ద కాలుష్యం చేస్తూ.. ఇబ్బందులు పెడుతున్న వాహనచోదకుల పట్ల కఠిన చర్యలు

తిరుపతిజిల్లా: జిల్లా ఎస్పి వి. హర్షవర్ధన్ రాజు ఐపిఎస్ గారి అదేశాలతో తిరుమలకు వస్తున్న భక్తులకు హారన్స్ తో శబ్ద కాలుష్యం చేస్తూ.. భక్తులను ఇబ్బందులు పెడుతున్న వాహనచోదకుల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్న తిరుమల ట్రాఫిక్ పోలీస్ సిబ్బందితిరుమలలో వెలసియున్న దేవదేవుడైన శ్రీ వెంకటేశ్వరుని దర్శించుకునేందుకు దేశ, విదేశాల నుండి భక్తులు వస్తున్నారు.దిగువ నుండి కొండ పైకి వస్తున్ననే శ్రీ వెంకటేశ్వరుని స్మరించుకుంటూ భక్తులు.. భక్తి పర్వసంతో వస్తూ... ఉంటారు. సుధీర ప్రాంతాల నుండి వస్తున్న భక్తులకు ప్రశాంతత కల్గించడం మనందరి బాధ్యత ని ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది అన్నారు.అలాంటి భక్తులకు ఇబ్బందులు కల్గిస్తూ...శబ్ద కాలుష్యం చేసుకుంటూ వస్తున్న వాహన చోదకులకు తిరుమల ట్రాఫిక్ పోలీసులు తొలుత వార్నింగ్ ఇచ్చారు.శబ్ద కాలుష్యం చేయవద్దని వార్నింగ్ ఇచ్చిన పట్టించుకొని వాహన చోదకుల పై చర్యలు మొదలుపెట్టారు.తిరుమల ట్రాఫిక్ సిబ్బంది స్పెషల్ డ్రైవ్ నిర్వహించి శబ్ద కాలుష్యం చేస్తున్న ద్విచక్ర వాహనాలు, కార్లు, జీబులపై కొరడా ఝుళిపించారు.తిరుమలకు వస్తున్న భక్తులకు ఎవరైన శబ్ద కాలుష్యం తో భక్తులకు ఇబ్బందులు గురి చేస్తే.. కఠినమైన తప్పవని హెచ్చరించారు.ట్రాఫిక్ పోలీసులు ఫైన్ వేస్తున్నారని అనుకోకుండా...తిరుమల కొండ పై వాహన చోదకులు శబ్ద కాలుష్యం చేయకుండా పోలీసులకు సహకరించాలన్నారు.తిరుమలకు వస్తున్న భక్తుల మనోభావాలు కాపాడవల్సిన బాధ్యత మనందరి పైన ఉందని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపిఎస్ గారు అన్నారు.

5 లో

## సిద్ధార్థలోహ్యాక్ పేస్ట్ 2025 వేడుకలు

# ప్రజాసేవకే మా కుటుంబం అంకితం

**మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసమే సీఎం చంద్రబాబు డ్వాక్రా తెచ్చారు**

**గత పాలకులు పథకాలు అమలు చేయకుండా మోసం చేశారు**

**అందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం**

**3వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో నారా భువనేశ్వరి వెల్లడి**

కుప్పం, మార్చి 28: ప్రజాసేవకే తమ కుటుంబం అంకితమైందని నారా భువనేశ్వరి అన్నారు. మహిళల ఆర్థిక అభ్యున్నతికి సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని , అందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని అన్నారు. గత పాలకులు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. 3వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో భాగంగా శాంతిపురం మండలం నక్కలపల్లి, రామకుప్పం మండలం కొంగనపల్లిలో నారా భువనేశ్వరి పర్యటించారు. నక్కలపల్లిలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామంలోని రాములవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మల్బరీ తోటలను నారా భువనేశ్వరి పరిశీలించారు. ఆ తర్వాత పట్టు పరిశ్రమలను సందర్శించారు. పట్టు పురుగుల నుంచి దారం తయారీ విధానంపై అక్కడి రైతులను అడిగి తెలుసుకున్నారు.

**పట్టు మహిళా రైతులతో భేటీ**

నక్కలపల్లిలో పట్టు మహిళా రైతులతో సమావేశమైన నారా భువనేశ్వరి మహిళలు భయాన్ని వదిలి ధైర్యంగా ముందడుగు వేస్తే సాధించలేనిది ఏం లేదన్నారు. నిజం గెలవాలి యాత్ర చేయడానికి నేను భయపడ్డాను. నిత్యం ప్రజా సేవలో ఉండే చంద్రబాబు గారిని అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు మేము చాలా బాధపడ్డాము. ఆ సమయంలో ప్రపంచంలోని తెలుగువారంతా ఆయనకు మద్దతుగా నిలబడ్డారు. టీడీపీ కుటుంబసభ్యులు ముఖ్యంగా మహిళలు అందించిన ప్రోత్సాహం, ధైర్యంతో నేను యాత్రను కొనసాగించాను. యాత్ర చేసేప్పుడు అన్ని వర్గాల ప్రజలను కలిసే అవకాశం , వారి కష్టసుఖాలను ప్రత్యక్షం చూసే అవకాశం నాకు కలిగింది. చంద్రబాబు గారు మహిళల కోసం రూపొందించి అమలు చేసిన పథకాల గురించి వారు నాకు చెబుతుంటే ఆశ్చర్యపోయాను.

**ఎలీప్ ద్వారా మహిళలకు నాణ్యమైన శిక్షణ**

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం సీఎం చంద్రబాబు గారు 32 ఏళ్ల క్రితం ఎలీప్ ను స్థాపించారు. దీని ద్వారా ఎంతోమంది మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగడమే కాకుండా పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి వెళ్లారు. ఇదే ఎలీప్ ను ఇప్పుడు మన కుప్పంలో ఏర్పాటు చేశాం. నేను కుప్పం నియోజకవర్గ మహిళలను కోరేది ఒక్కటే. ఎలీప్ ద్వారా నాణ్యమైన శిక్షణ పొంది పారిశ్రామికవేత్తలుగా ఎదగండి. అలాగే చంద్రబాబు గారు స్థాపించిన డ్వాక్రా ద్వారా మహిళలు ఆర్థికంగా ఉన్నతి సాధించాలని కోరుకుంటున్నాను. బ్యాంకు రుణాలను డ్వాక్రా మహిళలు సద్వినియోగం చేసుకోవాలి. పేదరికం లేని సమాజం సీఎం చంద్రబాబు గారి లక్ష్యం. పేదలందరికి సొంతిళ్లు, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నానని నారా భువనేశ్వరి అన్నారు.

## శ్రీకాళహస్తి ముస్లిం సోదరులకుఇఫ్తార్ విందు ఇచ్చిన బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులు.

శ్రీకాళహస్తి, మార్చి 28,మనం న్యూస్. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులు శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. శ్రీకాళహస్తి డిగ్రీ కళాశాల సమీపంలో ని ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన విందుకు భారీగా ముస్లిం మైనారిటీ సోదరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమం లో టీడీపీ నాయకులు విజయకుమార్, చెంచమ నాయుడు, నాయకులు పాల్గొన్నారు.

### మహిళా శిశు సంక్షేమ శాఖ

# అనుబంధ శాఖల సమన్వయంతో మంచి ఫలితాలు సాధించవచ్చు

**తల్లులకు బిడ్డలకు కౌమార యువతకి మమకారం, వాత్సల్యంతో మహిళా శిశు సంక్షేమ శాఖ సేవలు అందించాలి: ఎ. సూర్య కుమారి, ఆం.ప్ర రాష్ట్ర కార్యదర్శి మహిళా శిశు సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభావంతులు మరియు సీనియర్ సిటిజన్స్ శాఖ**

**ప్రజలకు అందించే ముఖ్యమైన సేవలలో మహిళా శిశు సంక్షేమ శాఖ సేవలు ఉన్నతమైనవి: జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్**

తిరుపతిటౌన్, మార్చి28,మనం న్యూస్: మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్న సేవలను తల్లులకు బిడ్డలకు కౌమార యువతకి మమకారం వాత్సల్యం తో అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ.సూర్య కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం నందు రాష్ట్ర సెక్రెటరీ, మహిళా శిశు సంక్షేమ శాఖ వారు జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ గారితో కలిసి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభావంతులు మరియు సీనియర్ సిటిజన్స్ శాఖ తదితర స్టేక్ హోల్డర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖద్వారా సేవలు పొందుతున్న తల్లీ బిడ్డలు, కౌమార యువత పట్ల మమకారం, వాత్సల్య%శీ% చూపించాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో మహిళలు, బాలింతలు, శిశువులకు అమలు చేస్తున్న పలు పథకాలపై వారు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో త్రాగునీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం , టాయిలెట్ల నిర్వహణలో వంద శాతం ఫలితాలు సాధించాలన్నారు. అదేవిధంగా వర్షపు నీటి సంరక్షణ కు సోక్ పిట్లకు చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం గుర్తించిన సుపోషిత్ పంచాయతీలలో నిబంధనలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు కల్పిస్తే ఆయా పంచాయతీలకు గుర్తింపుతో పాటు లక్ష రూపాయల పారితోషకం వస్తుందన్నారు. అదేవిధంగా పుట్టిన ప్రతి బిడ్డ ఉండాల్సిన ఎత్తుకు తగిన బరువు ఉండేలా చూడాల్సిన బాధ్యత శాఖలోని వివిధ స్థాయి ఉద్యోగులపై ఉందన్నారు. గర్భస్థ మహిళలకు నిర్దేశించిన పోషకాహారాన్ని క్రమం తప్పకుండా అందించాలన్నారు. అదేవిధంగా టీనేజ్ ప్రెగ్నెన్సీలను అరికట్టాల్సిన బాధ్యత ఉందన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో మైనారిటీ

3 లో

## ప్రమాణ స్వీకార మహోత్సవానికి భారీగా తరలిరండి

**టిడిపి నాయకులు, జాతీయ బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథం**

తిరుపతి మార్చి 27: యాదవ కార్పొరేషన్ కు తిరుపతి టిడిపి బిసి నాయకులు మాజీ తుడా చైర్మన్ జి నరసింహ యాదవ్ రాష్ట్ర చైర్మన్ గా ఏప్రిల్ 2వ తేదీన విజయవాడలో జరుగు ప్రమాణ స్వీకారం మహోత్సవానికి పార్టీ నాయకులు కార్యకర్తలు బీసీ కుల సంఘ నాయకులు భారీగా తరలిరావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి జగన్నాథం పిలుపునిచ్చారు . గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో తిరుపతి టిడిపి బీసీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏప్రిల్ రెండవ తేదీన ఉదయం 9 గంటలకు యాదవ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గా గొల్ల నరసింహ యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవం కు బీసీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలిరావాలని రజక సంఘం, గాండ్ల సంఘం, యాదవ సంఘం,నాయి బ్రాహ్మణ సంఘం, మత్స్యకారుల సంఘం, వడ్డెర సంఘం, వన్నెకుల క్షత్రియ సంఘం, పట్టు శాలి సంఘం, శాలివాహన సంఘ నాయకులు హాజరు కావాలని బీసీ కార్పొరేషన్ లో రాష్ట్రంలో ఉన్నతమైన చైర్మన్ పదవిని మన తిరుపతి నాయకులు నరసింహ యాదవ్ కు రావడం మనకందరికీ ఆనందంగా ఉందని కనుక తిరుపతి జిల్లా నుంచి భారీగా తరలి వెళ్దామని పిలుపునిచ్చారు . తిరుపతి నుండి భారీగా బీసీ కుల సంఘ నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని టిడిపి నాయకులు మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి .జగన్నాథం పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో రజక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కరాటే చంద్ర, గాండ్ల సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు జగన్నాథం, తిరుపతిలో కుల సంఘాల నాయకులు వడ్డెర సంఘం నాయకులు బాలాజీ , కరాటే చంద్ర , అక్కినపల్లి లక్ష్మయ్య , ఆముదాల తులసీదాస్ , శంకరయ్య , భక్తవత్సలం , అశోక్ తదితరులు పాల్గొన్నారు..

# చిన్నశేష వాహనంపై విహరించిన శ్రీ కోదండరాముడు

తిరుపతి(టీటీడీ),మార్చి28,మనం న్యూస్:తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం ఉదయం 8 గంటలకు చిన్నశేష వాహనంపై శ్రీ కోదండరాముడు విహరించి భక్తులను ఆశీర్వదించారు.గజరాజులు ముందు కదులుతుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. కైవల్య జ్ఞాన ప్రాప్తిలో కుండలినీశక్తి జాగృతం అత్యంత ఉత్కృష్టమైనది. ఈ కుండలినీశక్తి సాధారణంగా సర్పరూపంలో ఉంటుంది. భగవంతునిలో ఐక్యం కావడానికి అవసరమైన కుండలినీ శక్తి జాగృతాన్ని ప్రబోధించేదే చిన్నశేష వాహనం. అనంతరం ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు కల్యాణ మండపంలో శ్రీసీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. వాహనసేవలో తిరుమల చిన్నజీయర్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్ మునిశంకరన్ , టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, విశేష సంఖ్యలో

# మార్చి 30న టిటిడి స్థానిక ఆలయాల్లో ఉగాది వేడుకలు

**టిటిడి స్థానిక ఆలయాల్లో ఉగాది వేడుకలు వైభవంగా నిర్వహించనున్నారు.**

తిరుపతి(టీటీడి),మార్చి28,మనం న్యూస్: తిరుచానూరులోని శ్రీపద్మావతి అమ్మవారి ఆలయం, తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయం, శ్రీకోదండరామాలయం, శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉగాది సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగనున్నాయి. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో : తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు స్నపనతిరుమంజనం వైభవంగా జరుగనుంది. అనంతరం సాయంత్రం 6 నుంచి 7.30 గంటల వరకు పుష్పపల్లకీలో అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించనున్నారు. రాత్రి 8 నుంచి 8.30 గంటల వరకు పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో : తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఉగాది సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు జరుగనున్నాయి. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన నిర్వహిస్తారు. సాయంత్రం 4.30 నుంచి 6 గంటల వరకు ఉగాది ఆస్థానం నిర్వహిస్తారు.

శ్రీ కోదండరామాలయంలో : తిరుపతిలోని శ్రీ కోదండరామాలయంలో మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉగాది ఆస్థానం, పంచాంగ శ్రవణం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జీయర్ స్వామివారు మూలవర్లకు, ఉత్సవర్లకు వస్త్రసమర్పణ చేయనున్నారు.

కార్వేటినగరంలోని శ్రీవేణుగోపాలస్వామివారి ఆలయంలో : కార్వేటినగరంలోని శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో ఉదయం 4 గంటలకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన నిర్వహిస్తారు. సాయంత్రం 4 నుండి 5.30 గంటల వరకు ఆలయంలో ఉగాది ఆస్థానం, పంచాంగ శ్రవణం ర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం 5.30 నుండి రాత్రి 7.30 గంటల వరకు తిరువీధి ఉత్సవం నిర్వహించనున్నారు.

అప్పలాయగుంట : అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఉదయం 9 నుండి 10 గంటల వరకు పంచాంగ శ్రవణం ఉగాది ఆస్థానం నిర్వహించనున్నారు.

శ్రీనివాస మంగాపురం: శ్రీనివాస మంగాపురం శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఉదయం 9 నుండి 10.30 గంటల వరకు పంచాంగ శ్రవణం ఉగాది ఆస్థానం నిర్వహించనున్నారు.

# అన్నమయ్య కీర్తనలతో సామాజిక చ్కెతన్యం : ఆచార్య సర్వోత్తమరావు

తిరుపతి(టీటీడి),మార్చి28,మనం న్యూస్: సమాజంలో విలువలను పునరుద్ధరించి, సామాజిక, ఆధ్యాత్మిక చ్కెతన్యం పెంచేందుకు అన్నమయ్య కీర్తనలు ఎంతగానో దోహదపడతాయని ఎస్వీ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు సర్వోత్తమరావు పేర్కొన్నారు. శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల 522వ వర్ధంతి ఉత్సవాల్లో భాగంగా తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో జరుగుతున్న సాహితీ సదస్సులు శుక్రవారం రెండో రోజుకు చేరుకున్నాయి.

ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన ఆచార్య సర్వోత్తమరావు "అన్నమయ్య సంకీర్తనలు – సామాజిక దృష్టి" అనే అంశంపై ఉపన్యసించారు. ఆనాటి సామాజిక పరిస్థితుల్లో అన్ని వృత్తుల వారు సమానమేనని, రాజు – పేద తేడాలు ఉండకూడదని, అందరికీ శ్రీహరే అంతరాత్మ అని అన్నమయ్య తెలియజేశారని చెప్పారు. ఆశ్రమ ధర్మాల్లో గృహస్తాశ్రమ గొప్పదనాన్ని సంకీర్తన ద్వారా తెలియజేశారన్నారు. పలు సంకీర్తనల్లో రాయలసీమ మండలికానికి పెద్దపీట వేశారని చెప్పారు. అన్నమయ్య కీర్తనలను చదివినా, విన్నా వ్యక్తిత్వ వికాసం కలుగుతుందని తెలిపారు. ఈ విషయాలను సాధారణ ప్రజలకు సైతం అర్థమయ్యేలా అన్నమయ్య సంకీర్తనలు రచించారని వివరించారు.

శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాల తెలుగు అధ్యాపకులు శ్రీమతి కృష్ణవేణి "అన్నమయ్య సంకీర్తనలు – పురాణ గాథలు " అనే అంశంపై ఉపన్యాసిస్తూ, హంపిలో 1400వ సంవత్సరానికి శ్రీ నారసింహ ఆలయం ఉన్నట్లు, అన్నమయ్య 64 కీర్తనలలో శ్రీ నారసింహస్వామిని కీర్తించినట్లు వివరించారు. రాముడు మాధవుడుగా అవతరించెను అని శ్రీరామచంద్రమూర్తిని అన్నమయ్య కీర్తిస్తూ ప్రజల్లో భక్తి భావాలను చేరవేశారన్నారు. రామచంద్రుడితను రఘువీరుడితను అని రామాయణాన్ని నరనరాన, జానపదాల్లో రామాయణాన్ని ఉచ్చరించారని మాట్లాడారు. అన్నమయ్య హంపిలోని వివిధ ఆలయాలను దర్శించి నాటి వైభవాన్ని, సామాజిక జీవనాన్ని కూడా అద్భుతంగా వర్ణించారని తెలిపారు. అన్నమయ్య దర్శించిన క్షేత్రాలు, ప్రాంతాలను సంకీర్తనల్లో పొందుపరచడం వల్ల ఆనాటి చరిత్రను తెలియజేశారని తెలిపారు. అప్పటి వరకు ఉన్న పద్య, గద్యం కాకుండా పద కవితలతో జన బాహుళ్యంలోకి భక్తి తత్వాన్ని తీసుకు వెళ్ళిన్నట్లు తెలిపారు.

జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆచార్యులు డాక్టర్ నల్లన్న "పోతన – అన్నమయ్య " అనే అంశంపై ఉపన్యసిస్తూ పరమ భాగవతోత్తముడైన పోతన పద్య రచన ద్వారా శ్రీ మహావిష్ణువును కీర్తించగా, హరి కీర్తనాచార్యుడైన అన్నమయ్య పద సాహిత్యంద్వారా ఆ దేవదేవుని కీర్తించారని అన్నారు. అన్నమయ్య కీర్తనల్లో భక్తి కన్నా ఆర్తి ఎక్కువగా ఉంటుందన్నారు. పోతన కవిత్వంలో భక్తికి ఎక్కువ ప్రాధాన్యత ఉందని తెలిపారు. అన్నమయ్య, పోతన ఒకే కాలానికి చెందిన వారని, ఇద్దరిదీ వ్యవసాయ కుటుంబమేనని తెలిపారు. జీవాత్మను పరమాత్మలో ఐక్యం చేయడమే లక్ష్యంగా వీరు రచనలు చేశారని వివరించారు.

అనంతరం సాయంత్రం 6 నుండి 8.30 గంటల వరకు తిరుపతికి చెందిన శ్రీ ఆనంద బట్టర్ బృందం సంగీత సభ, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులచే వాయిద్య సంగీత కార్యక్రమం నిర్వహించనున్నారు.

అంతకుముందు ఉదయం 9 నుండి 10.30 గంటల వరకు తిరుపతికి చెందిన శ్రీమతి బుల్లెమ్మ బృందం గాత్ర సంగీతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఇంఛార్జి సంచాలకులు కె.రాజగోపాల రావు, అధికారులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# "సర్వ దేవతా ప్రార్థనా శ్లోకాలు"పాకెట్ సైజ్ పుస్తకావిష్కరణ.

శ్రీ వెంకటేశ్వర వేదిక్ యూనివర్సిటీలో "సర్వ దేవతా ప్రార్థనా శ్లోకాలు" అనే పాకెట్ సైజు పుస్తకావిష్కరణ శుక్రవారం జరిగింది. ఈ పుస్తకాన్ని రెడ్ శాండర్స్ టాస్క్ ఫోర్స్ డీఎస్పీ జి. బాలిరెడ్డి సంకలనం గావించారు. ఈ కార్యక్రమంలో వేదిక్ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ ఆచార్య రాణి సదాశివ మూర్తి, స్విమ్స్ డైరెక్టర్/వీసీ డాక్టర్ ఆర్వీ కుమార్, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య జీఎస్ ఆర్ కృష్ణమూర్తి, ఆర్ఎస్ఏఎస్టీఫ్ ఎస్పీ పీ. శ్రీనివాస్, టీటీడీ అధికారి డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా "సర్వ దేవతా ప్రార్థనా శ్లోకాలు" అనే పుస్తకాన్ని సంకలనం చేసిన డీస్పీ బాలిరెడ్డి గారిని అభినందించారు. ఈ పుస్తకం అందరికీ అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు.

## కుప్పం మున్సిపల్ పరిధిలోని ఎంఎం మహల్ లో ఇఫ్తార్ విందు

**ఇఫ్తార్ విందులో పాల్గొన్న నారా భువనేశ్వరి**

కుప్పం మార్చి 28 మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీకి సంబంధించి ఎం ఎం మహల్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించిన భువనేశ్వరి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, టిడిపి నేతలు సురేష్ బాబు మరియు మైనారిటీ నేతలు జాకేర్ తదితరులు పాల్గొన్నారు.

## రామకుప్పం లోనూతనంగా ఎన్నికైన ఎంపీపీ మరియు వైస్ ఎంపీ పి లను సన్మానించిన కార్యక్రమం

**ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం**

కుప్పం మార్చి 28 మనం న్యూస్: రామకుప్పం మండలం సంబంధించినూతనంగా ఎన్నికైన ఎంపీపీ సులోచన గుర్రప్ప వైస్ ఎంపీపీ వెంకట్రామయ్య గౌడ్ ని సత్కరించిన ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, మాజీ గంగమ్మ గుడి చైర్మన్ రవిచంద్రబాబు ,మాజీ జెడ్పిటిసి మునుస్వామి పట్రా నారాయణ , జయశంకర్ మరియు ముఖ్యమైన నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఏప్రిల్‌లో తిరుమలలో విశేష పర్వదినాలు



తిరుమల,మార్చి28,మనం న్యూస్: తిరుమల శ్రీవారి ఆలయంలో ఏప్రిల్ నెలలో జరుగనున్న విశేష పర్వదినాల వివరాలు ఇలా ఉన్నాయి. ఏప్రిల్ 6న శ్రీరామ నవమి ఆస్థానం. ఏప్రిల్ 7న శ్రీరామ పట్టాభిషేక ఆస్థానం. ఏప్రిల్ 8న సర్వ ఏకాదశి. ఏప్రిల్ 10 నుండి 12వ తేది వరకు వసంతోత్సవాలు. ఏప్రిల్ 12న చైత్ర పౌర్ణమి గరుడ సేవ, తుంబురు తీర్థ ముక్కోటి. ఏప్రిల్ 23న భాష్యకార్ల ఉత్సవారంభం. ఏప్రిల్ 24న మత్రత్రయ ఏకాదశి. ఏప్రిల్ 30న పరశురామ జయంతి, భృగు మహర్షి వర్ష తిరు నక్షత్రం, శ్రీనివాస దీక్షితులు వర్ష తిరు నక్షత్రం, అక్షయ తృతీయ.

## హిందూ ధర్మం పంచాంగం ఆవిష్కరించిన టీటీడీ చైర్మన్

తిరుమల,మార్చి28,మనం న్యూస్: హిందూ ధర్మం ఛానెల్ రూపొందించిన శ్రీ విశ్వవసు నామ సంవత్సర పంచాంగాన్ని టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు తిరుమలలోని పెద్ద జీయర్ మఠంలో పెద్ద జీయర్ స్వామితో కలిసి ఆవిష్కరించారు. పంచాంగంలోని విశేషాలను చైర్మన్ పెద్ద జీయర్ స్వామికి వివరించారు. ఈ సందర్భంగా మఠంలోని మందిరంలో పంచాంగాలకు పూజలు నిర్వహించి చైర్మన్ ను పెద్ద జీయర్ స్వామి పట్టు వస్త్రంతో సత్కరించి ఆశీర్వాదం అందజేశారు.

## శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం వారి హుండీ ఆదాయం 1,34,52,997 రూపాయలు

కానిపాకం మార్చ్ 28 మనం న్యూస్ శ్రీ స్వామివారి హుండీ లెక్కింపు ద్వారా 21 రోజులకు రాబడిన ఆదాయం – 1,34,52,997/– రూపాయలు, బంగారం :– 31. గ్రాములు, వెండి :–2, కిలోల 420 గ్రాములు గో సంరక్షణ హుండీ ద్వారా – 7,300/– రూపాయలు. నిత్య అన్నదానం హుండీ ద్వారా – 40,404/– రూపాయలు. అమెరికా 620 డాలర్లు ఆస్ట్రేలియా 20 డాలర్లు కెనడా 50 డాలర్లు ఇంగ్లాండ్ 10 పౌండ్స్ మలేషియా 4 రింగ్స్ యూరో 10 యూరోలు సింగపూర్ 11 డాలర్లు ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీ పెంచల కిషోర్ గారు, తెలిపారు, ఈ హుండీ లెక్కింపులో పాల్గొన్నవారు, చిత్తూరు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శ్రీ చిట్టెమ్మ, ఏఈఓలు – ఎస్.వి. కృష్ణారెడ్డి, హరిమాధవరెడ్డి, ధనంజయ, ప్రసాద్, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, పర్యవేక్షకులు – కోదండపాణి, శ్రీధర్ బాబు, దేవస్థానం సిబ్బంది, సేవకులు, యూనియన్ బ్యాంక్ కాణిపాకం శాఖ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో ప్రభుత్వ విప్ మరియు శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవి రావు

కానిపాకం మార్చి 28 మనం న్యూస్ శ్రీ స్వామి వారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ మరియు శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవి రావు , కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు చిత్రపటాన్ని అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## శివుని దర్శించుకున్న పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష.

శ్రీకాళహస్తి, మార్చి 28,మనం న్యూస్. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని పలాస నియోజకవర్గం ఎమ్మెల్యే గౌతు శిరీష వారి కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం దర్శించుకున్నారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేసిన వారికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిప్రత్యేక దర్శనం చేయించారు.

## పులి శ్రీకాంత్ ఆధ్వర్యంలో అన్నదానం.

శ్రీకాళహస్తి, మార్చి 28,మనం న్యూస్. అంబేద్కర్ సర్కిల్ వద్ద దళిత నాయకుడు కీ.శే. పులి మస్తాన్ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు పులి శ్రీకాంత్ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమం ను ప్రారంభించారు. ముందుగా పులి మస్తాన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## టాటా ఏసీ ఢీ వృద్ధుడు మృతి

మనం న్యూస్ సదుం మర్చి 28: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలో టాటా ఏసీ ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. %ూఅ% షేక్ షేవలి వివరాలమేరకు సదుం మండలం అమ్మగారిపల్లి నివాసి కృష్ణ మూర్తి 79 శుక్రవారం సొంత సిమెంట్ రాళ్ళ ఫ్యాక్ట్రీ దగరకు వెళుతుండగా వెనక వైపు నుండి %ూ్రా 03ఙ% 3326 నెంబర్ టాటా ఏసీ అతి వేగంగా వచ్చి ఢీ కొనడంతో కృష్ణా మూర్తికి తలకు బలమైన గాయం కావడంతో క్షతగాత్రన్ని స్థానికులు హుటా హుటిన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపినట్లు ఆయన స్థానిక విలేకరులకు వివరించారు మృతుని కుమారుడు మోహన్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## పదవి విరమణ.. ఘనంగా సన్మానించారు

ఐరాల మండలం విస్తరణ అధికారి, కాణిపాకం పంచాయతీ కార్యదర్శి గౌరవనీయులు కుసుమకుమారి, గుడిపాల ఎంపీడీవో, విధులు నిర్వహిస్తున్న వీరు నేడు పదవి విరమణ పొందిన వీరికి కాణిపాకం పంచాయతీ సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, దంపతులు, ఐరాల మండలం వైయస్సార్ పార్టీ కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి అలియాస్ బుజ్జి రెడ్డి, మరియు కాణిపాకం వార్డు మెంబర్లు తదితరులు అందరూ కలిసి వీరిని దుశ్శాలువతో, గజమాలతో, ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రజలు సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా ఉగ్గుమూడి గురునాధం నియామకంపై హర్షం.

బుచ్చినాయుడు కండ్రిగ, మార్చి 28,మనం న్యూస్: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ పరిధిలోని బుచ్చినాయుడు కండ్రిగ మండలానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉగ్గుమూడి గురునాధం కు రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గా నియమించింది.ఈ నియామకం పై మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లడం ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని,జగన్ మోహన్ రెడ్డి చెప్పినట్లు పార్టీ కోసం కష్టపడిన ప్రతిఒక్కరికీ కీలక బాధ్యతలు ఇస్తానని చెప్పడమే కాదు,చేసి చూపించారు అని చెప్పారు. నూతనంగా ఎన్నికైన ఉగ్గుమూడి గురునాధం మాట్లాడుతూతనపై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయిలో అవకాశం ఇచ్చిన పార్టీ అధ్యక్షులు వైయస్.జగన్ కు,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి,జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి కి,పార్లమెంట్ సభ్యుడు మద్దిల గురుమూర్తి కి,సత్యవేడు నియోజకవర్గ ఇంచార్జ్ నూకతోటి రాజేష్ కి, వెన్నంటే ఉండి మాలో ఒకడిగా అందరినీ కలుపుకుంటూ పార్టీని ముందుకు నడిపిస్తున్న బి యన్ కండ్రిగ మండల అధ్యక్షుడు కొణతనేని మణి నాయుడు కు,హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీ పట్ల,ఇచ్చిన బాధ్యత పట్ల ,శ్రద్ధతో పక్షపాతం లేకుండా పనిచేస్తానన్నారు.పార్టీకి అన్నీ విధాలుగా అండగా ఉంటూ ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

## ఘనంగా దళిత నేత పులిమస్తాన్ వర్ధంతి.

శ్రీకాళహస్తి, మార్చి 28,మనం న్యూస్. సంఘ సేవకులు ,దళిత సంఘ నాయకుడు పులి మస్తాన్ 9వ వర్ధంతి నిఆయన కుమారుడు పులి శ్రీకాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ కాళహస్తి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.దళిత సంఘ నాయకులు పలువురు పులి మస్తాన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు

## ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో పాటు ఓబీసీమోర్చా జాతీయ అధ్యక్షుల్ని కలసిన కోలా ఆనంద్.



శ్రీకాళహస్తి, మార్చి 28,మనం న్యూస్ : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ఇటీవల నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికగాబడిన సోము వీర్రాజుతో పాటు ఓబీసీమోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె. లక్ష్మణ్ ను ఢిల్లీలో ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల కాలంలో భారతీయ జనతా పార్టీ తరుపున ఏకగ్రీవంగా ఎమ్మెల్సీగా సోము వీర్రాజు ఎన్నిక కావడంతో డిల్లీలోని సంఘం, బీజేపీ, ఎన్డీయే రాజకీయ పక్షాల పెద్దలను గత కొద్ది రోజులుగా మర్యాదపూర్వకంగా కలవడం జరుగుతున్నది. అందులో భాగంగానే శుక్రవారం సోము వీర్రాజు తో పాటు కోలా ఆనంద్ కూడా డాక్టర్ కె. లక్ష్మణ్ ని కలవడం జరిగినది.

## తమిళనాడు కు పుష్పాలు వెదజల్లి గంగ నీటిని విడుదల చేసిన అధికారులు

సత్యవేడు, మార్చి 28,మనం న్యూస్: తమిళనాడుకు ఇటు ఆంధ్ర,అటు తమిళనాడు అధికారులు సంయుక్తంగా తెలుగు గంగ నీటిని విడుదల చేశారు.శుక్రవారం సత్యవేడు మండలం తొండుగులి జీరో పాయింట్ వద్ద తెలుగు గంగ ఈఈ సుబ్బరత్నారెడ్డి,తమిళనాడు నీటిపారుదల శాఖ ఏఈ సతీష్ తదితరులు పుష్పాలు వెదజల్లి జలహారతితో నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా శ్రీకాళహస్తి గంగ ఈఈ సుబ్బరత్నారెడ్డి మాట్లాడుతూ చెన్నై వాసుల దాహార్తిని తీర్చడానికి గంగను విడుదల చేసామన్నారు.తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థన మేరకు కండలేరు జలాశయం నుంచి 1300 క్యూసెక్కులు మార్చి 24వ తేదీన గంగ విడుదల అయిందన్నారు.1996 నుంచి తెలుగు గంగ నీటిని క్రమం తప్పకుండా విడుదల చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఇప్పటివరకు తమిళనాడుకు 113 టీఎంసీల నీటిని పంపడం జరిగింది అన్నారు.కాగా జీరో పాయింట్ వద్ద 0.32 సెంటీమీటర్ల లోతు 52 క్యూసెక్కుల ప్రవాహ వేగంతో గంగనీరు ప్రవహిస్తోందన్నారు.మూడు నెలల పాటు తమిళనాడుకు గంగ ప్రవహిస్తుందని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో గంగ డిఈ శ్రీహరి,ఏఈఈలు వెంకటేశులు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన గుడిపాల ఎంపీడీవో...

గుడిపాల.. మార్చి 28 మనం న్యూస్ గుడిపాల ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న శివరాజన్ శుక్రవారం పదవి విరమణ పొందారు ఈ సందర్భంగా కాణిపాకం వద్ద ఓ ప్రైవేటు కల్యాణ మండపం నందు ఆయన పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు పదవి విరమణ పొందిన ఎంపీడీవో శివరాజన్ దంపతులను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుబ్రమణ్యం నాయుడు మాజీ జడ్పిటిసి సుమతి మురళి బాలాజీ నాయుడు మరియు అధికారులు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఇతర పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచి తను నిర్వహించిన వృత్తికి వన్నెతెచ్చిన వ్యక్తి అని కొనియాడారు.

## ఘనంగా కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ సెక్రటరీ

# ఎన్ సాగర్ రాజ్ గారి జన్మదిన వేడుకలు

కుప్పం మార్చి 28 మనం న్యూస్: కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ సెక్రటరీ ఎన్ సాగర్ రాజ్ గారి జన్మదిన వేడుకలు కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ లోశుక్రవారం నాడు ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమములో అయన మాట్లాడుతూ బి సి ఎన్ విద్యా సంస్థల లో పనిచేస్తున్నబోధన మరియు బోధనేతర సిబ్బంది తనపై చూపిస్తున్న ప్రేమ మరియు ఆప్యాయత ఎంతో విలువైనదని తెలిపారు తమవిద్యాసంస్థల లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు . బి సి ఎన్ విద్యాసంస్థలలోచదువుకోని ఎంతోమంది విద్యార్థులు ప్రముఖ కార్పొరేట్ సంస్థలలో ను, ప్రభుత్వరంగా సంస్థలలోను పనిచేయుచున్నారనిమరియు దేశ విదేశాలలో ఉన్నత పదవులు నిర్వహిస్తున్నారని, ఇది తనకు ఎంతో గర్వంగా ఉన్నదని తెలిపారు. అనంతరం సాగర్ రాజ్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ ను కట్ చేయడం జరిగింది మరియు బి సి ఎన్ విద్యాసంస్థపనిచేయుచున్న బోధన మరియు బోధనేతర సిబ్బంది ఆయనను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా తనజన్మదినోత్సవాన్ని పునస్కరించుకొని కుప్పం ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహం నకు ఆర్ ఓ ప్లాంట్ ( వాటర్ ప్యూరీఫైర్ ) మరియు ప్రభుత్వ బాలికల కళాశాల వసతిగృహం నకు ఆర్ ఓ ప్లాంట్ వాటర్ ప్యూరీఫైర్ మరియు నీటి సంపుమోటర్ ఆయన వితరణం చేసారు. కె ఈ సి సెక్రటరీ ఎన్ సాగర్ రాజ్ గారి జన్మదినోత్సవాన్ని పునస్కరించుకొని కుప్పం గవర్నెమెంట్ హాస్పిటల్మరియు కుప్పం డిగ్రీ కాలేజీ ఆధ్వర్యములో రక్తదాన కార్యక్రమమును నిర్వహించారు. కుప్పం గవర్నెమెంట్ హాస్పిటల్ డాక్టర్ హరిప్రియ గారి ఆధ్వర్యములో సుమారు 30 యూనిట్ ల రక్తాన్ని విద్యార్థులు దానం చేయడం జరిగింది. అనంతరంనిర్వహించిన ఉగాది ఉత్సవ్ కార్యక్రమములో సాగర్ రాజ్ ఉత్సహంగా పాల్గొని విద్యార్థులకు తెలుగు సంవత్సరశుబాకాంక్షలు తెలియజేసారు . అనంతరం విద్యార్థులు సంగీత, సాహిత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమములో బి సి ఎన్ విద్యాసంస్థల చైర్మన్ బి.సి నాగరాజ్ ,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్ .భాస్కరన్, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ సుధారాణి నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ విమల జోసెఫ్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు .

# హత్యా ప్రయత్నం కేసులో నిందితుడు భాస్కర్ అరెస్టు.

**వివరాలను వెల్లడించిన సీఐ మురళీ.**

సత్యవేడు, మార్చి 28,మనం న్యూస్: వాహనంతో ఢీ కొట్టి చంపడానికి ప్రయత్నించిన కేసులో తిరుపతి జిల్లా సత్యవేడు మండలం కన్నవరం గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ తేరువాయి భాస్కర్(44)ను స్థానిక పోలీస్ అధికారులు గురువారం ఆర్టీసీ బస్టాండ్ వద్ద అదుపులోకి తీసుకున్నారు.ఇందుకు సంబంధించి శుక్రవారం సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సీఐ మురళి నాయుడు కేసు వివరాలను వెల్లడించారు.సత్యవేడు పట్టణం ఉలవ చేను క్రీడాకారుడు పవన్ కబాడీ ఆడడానికి తరచూ నాగలాపురం మండలం బీరకుప్పం గ్రామానికి వెళ్తున్న నేపథ్యంలో కన్నవరం హరిజనవాడ సంధ్య కుమార్తె సుమిత్ర తో పరిచయం ఏర్పడి అది ప్రేమగా మారింది. గడచిన మూడేళ్లుగా వీరిద్దరి మధ్య ప్రేమ వ్యవహారం కొనసాగుతుందన్నారు.అయితే పవన్ సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలు రాయగా,అదే సమయంలో సుమిత్ర కూడా నాగలాపురం అక్షర జూనియర్ కాలేజీలో ఇంటర్ పరీక్షలు రాసి ఇంటి వద్ద ఉన్నారన్నారు.పవన్ సుమిత్రను కలుసుకోవడానికి కన్నవరం హరిజనవాడకు వెళ్లడం షరా మామూలుగా మారింది అన్నారు.ఇదే సందర్భంలో కన్నవరం హరిజనవాడకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ కూడా సుమిత్ర తల్లి సంధ్యతో మూడేళ్లుగా అత్యంత సన్నిహితంగాఉంటున్నారన్నారు.దీంతో సంధ్య మాట విని సుమిత్రను ప్రేమించవద్దని,పరువు తీయవద్దని కన్నవరం వస్తే చంపేస్తానంటూ ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ పవన్ హెచ్చరిస్తూ బెదిరించడం జరిగింది అన్నారు. అయితే ఈ విషయాన్ని పవన్ సుమిత్రకు చెప్పారన్నారు. తమ ప్రేమ వ్యవహారంలో భాస్కర్ ఎలా జోక్యం చేసుకుంటారో అంటూ గట్టిగా బుద్ధి చెప్పాలని సుమిత్ర కోరడంతో పవన్ కక్ష పెంచుకున్నాడు.ఈ నేపథ్యంలోనే సత్యవేడులో నివాసం ఉంటున్న స్నేహితుడు భరత్, బీరకుప్పం హరిజనవాడలో నివాసముంటున్న కబడ్డీ ప్లేయర్స్ సారధి,ఉదయ్ కు చెప్పి ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ ని బెదిరించాలనినిర్ణయించారన్నారు.మార్చి 24వ తేదీన పవన్ తన స్నేహితుడైన భరత్ తో కలిసి ద్విచక్ర వాహనంపై బీర కుప్పం గ్రామానికి వెళ్లారన్నారు.అక్కడ కబడ్డీ ప్లేయర్స్ సారధి,ఉదయ్లను కలిసి భాస్కర్ ను బెదిరించాలనిమాట్లాడుకున్నారన్నారు.అంతట పవన్ భాస్కర్కు ఫోన్ చేసి నువ్వు ఏమన్నా సుమిత్ర బంధువా దీనిపై కన్నవరం వచ్చి మాట్లాడుతామన్నారు.అదే సమయంలో మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో ముగ్గురు స్నేహితులతో కలిసి వచ్చి భాస్కర్తో గొడవకు దిగారన్నారు.పవన్ను బూతు మాటలతో భాస్కర్ తిట్టడంతో నలుగురు రెచ్చిపోయారు.ఈ క్రమంలో నలుగురు కలిసి భాస్కర్ను కొట్టారన్నారు.ఇది తట్టుకోలేని ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ ప్రతీకారంగా పవన్ను మట్టు పెట్టాలని నిర్ణయించుకు న్నారన్నారు.మార్చి 24వ తేదీ సాయంత్రం నాలుగున్నర గంటల ప్రాంతంలో ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ అశోక్ లైలాండ్ లగేజ్ వ్యాన్ నడుపుతూ సత్యవేడు నుంచి కన్నవరం గ్రామానికి వెళుతుండగా మార్గమధ్యలో ఏయంపురం గ్రామానికి సమీపంలో నాగసుబ్బమ్మ భూమి వద్ద పవన్ ముగ్గురు స్నేహితులతో కలిసి స్కూటీపై ఎదురుగారావడంగమనించారన్నారు. దీంతో ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ కోపోద్రిక్తుడై ఎలాగైనా చంపేయాలి అన్న ఉద్దేశంతో వాహనం స్పీడ్ పెంచి స్కూటీని ఢీ కొట్టారన్నారు.భాస్కర్ నడిపిన వాహనము నాగభూషణమ్మ భూమిలోకి దూసుకుపోయి ఆగిందన్నారు.దీంతో ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ వాహనం నుంచి కింద దిగి చూడగా పవన్తో పాటు మిగిలిన ముగ్గురు స్నేహితులు తీవ్రంగా గాయపడి కింద పడడంతో ఇది గమనించిన భాస్కర్ వాహనం విడిచిపెట్టి పరారయ్యారన్నారు.

దీనిపై బాధితుడు పవన్ ఫిర్యాదు చేయడంతో ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ పై హత్యప్రయత్నం కేసు నమోదు చేసినట్టు ఈ సందర్భంగా సిఐ మురళి నాయుడు తెలిపారు.ఈ కేసును వరదయ్యపాలెం ఎస్సై మల్లికార్జున దర్యాప్తు జరపడంతో నిందితుడు భాస్కర్ ను అరెస్టు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో నాగలాపురం ఎస్ఐ సునీల్ తదితరులు ఉన్నారు.

## చిత్తూరులో మహాత్మా జ్యోతిరావు పులే బిసి భవన్ లో

# రూ.53 లక్షలతో నిర్మించిన అదనపు గదులను

(మొదటి పేజీ తరువాయి)

చిత్తూరు డిపోకు 31 నూతన ఆర్టీసీ బస్సులను మంజూరు చేశామన్నారు. ఎన్డిఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధికి అలుపెరుగని పోరాటం చేస్తామన్నారు. చిత్తూరు జిల్లా చెన్నై, బెంగళూరు పట్టణాలకు దగ్గరగా ఉండడం, ఎక్స్ ప్రెస్ వే , నేషనల్ హైవే లు అనుసంధానం కావడంతో పలు పరిశ్రమలు ఏర్పాటుకు అవకాశం ఉందని, యువతకు ఉపాధి కల్పనకు కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్, స్థానిక శాసన సభ్యుల చొరవతో స్వచ్ఛంద సంస్థలు నోడల్ ఏజెన్సీల ద్వారా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లాలో దాదాపు 301 మంది విభిన్న ప్రతిభావంతులైన బాల బాలికలకు ట్రైసైకిల్ లు, హియరింగ్ ఎయిడ్ లు, మొదలగు సహాయక ఉపకరణాల పంపిణీ చేపట్టామన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని హంగులతో మహాత్మా జ్యోతి రావు ఫూలే బిసి భవన్ ను నిర్మించుకున్నామని, ఈ భవనంలో భవిష్యత్తులో పలు కార్యక్రమాలు చేపడతామన్నారు. బిసిల అభ్యున్నతికి అవసరమైన పలు సమావేశాలు, పోటీ పరీక్షల నిర్వహణకు అవసరమైన శిక్షణా తరగతులు, సామాజిక కార్యక్రమాలు నిర్వహణకు బిసి భవన్ ను ఉపయోగించడం జరుగుందన్నారు. కార్యక్రమాలు, సమావేశాల నిర్వహణకు అవసరమైన వెలుతురుతో కూడిన గదులు, త్రాగునీటి వసతి, వంట గది, అదనపు గదులతో బిసి భవన్ నిర్మాణం చేయడం జరిగిందని, బి సి సంక్షేమ శాఖ అధికారులు బి సి భవన్ పరిసర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చిత్తూరు ఎం ఎల్ ఏ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల సంక్షేమం ఏకైక అజెండాగా ఎన్డిఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి రాజకీయంగా ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ లకు సమాన హక్కులు కల్పించారు. బిసి ల ఎదుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిత్యం వెన్నుదన్నుగా ఉంటుందన్నారు. చిత్తూరు నియోజకవర్గంలో ప్రజలకు ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద, చుడా చైర్ పర్సన్ కటారి హేమలత, ఉప మేయర్ రాజేష్ రెడ్డి, సమగ్ర శిక్ష ఏపీసీ వెంకట రమణ, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రబ్బానీ భాష, ఈడి బీసీ కార్పొరేషన్ శ్రీదేవి, వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సిఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, నాయకులు చల్లా బాబు, ఏ ఎస్ మనోహర్, గాంధీ, అట్లూరి శ్రీనివాసులు, చంద్ర ప్రకాష్, కార్పొరేటర్లు సుజని, అశోక్, ఇందు కురబ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, బీసీ నాయకులు సిఏంటి త్యాగరాజన్, షణ్ముగం, సతీష్, శ్రీనివాసులు, పూసల రవి, రాణి, శరత్ చంద్ర, అద్దంకి రమణ, విజయ కుమార్, నాగరాజు గౌడ్, ధరణి ప్రకాష్, వెంకటేష్ యాదవ్, గోపాల్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శిశు సంక్షేమ శాఖ

# అనుబంధ శాఖల సమన్వయంతో మంచి ఫలితాలు సాధించవచ్చు

(మొదటి పేజీ తరువాయి)

తీరని యువతీ యువకులను గుర్తించాలని , అలాగే పాఠశాల డ్రాప్ ఔట్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పురోగతి అన్ని శాఖల సమన్వయంతో ముడిపడి ఉందని, అన్ని సంబంధిత శాఖలు చక్కటి విధానంలో పని చేయాలని అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ వైద్య ఆరోగ్య శాఖ అనుసంధానంతో చాలా ముడిపడి ఉంటుందని అన్నారు. స్టంటింగ్, బరువు తక్కువ గల పిల్లలు, మాల్ న్యూట్రిషన్ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి సప్లిమెంట్ న్యూట్రిషన్ అందించాలని సూచించారు. పుట్టిన పిల్లల నుండి వారు పాఠశాలలో చేర్చే వరకు అంగన్వాడీ కేంద్రాలలో ఆట పాటలతో విద్య అందించి వారిని ఎలాంటి డ్రాప్ అవుట్ లేకుండా రెగ్యులర్ పాఠశాలల్లో చేర్పించడం మన బాధ్యత అని తెలిపారు. వాష్ కార్యక్రమం, సక్షం కార్యక్రమం అమలు చక్కగా జరగాలని సూచించారు. సక్షం పాఠశాలల కొరకు కేంద్ర ప్రభుత్వం లక్ష రూపాయలు ఇస్తోందని, వాటితో ఎంతో అద్భుతంగా సదుపాయాల కల్పనతో పిల్లలు ఆకర్షితులై వారి నమోదు శాతం పెరిగేలా సదరు అంగన్వాడి పాఠశాలకు వెళ్ళాలి అనే భావన కలిగేలా నిర్వహించాలని తెలిపారు. బేబీ ఫీడింగ్ రూం ల ఏర్పాటు ఎంతో సృజనాత్మకంగా అన్ని సదుపాయాలతో ఏర్పాటు చేయడం చాలా అద్భుతమని అన్నారు. పోక్సో కేసులపై, చట్టం పై అమ్మాయిలకు, అబ్బాయిలకు అవగాహన కల్పించాలని సూచించారు. సోషల్ మీడియా, సినిమాల ప్రభావం టీనేజ్ పిల్లలపై ఎక్కువ ప్రభావం ఉంటుందని, బాల్య వివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీలు జరగకుండా చూడాలని, వాటి వలన కలిగే అనర్థాలను అమ్మాయిలకు వివరించాలని అన్నారు. ఐసిపిఎస్ కార్యక్రమం ఒక మంచి కార్యక్రమం అని అన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డనుండి 1000 రోజుల వరకు తల్లికి, వారి కుటుంబాలకు ఏప్రిల్ 8 నుండి పోషణ్ అభియాన్ కార్యక్రమం ద్వారా పలు అవగాహన కార్యక్రమాలపై వివరించాలని తెలిపారు. జల్ జీవన్ మిషన్, స్వచ్ఛ ఆంధ్ర అనుసంధానంతో రన్నింగ్ వాటర్ మరుగుదొడ్లు ఉండేలా సకాలంలో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళ వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నందు ఖాళీలు భర్తీ చేయాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి మహిళా పోలీస్ వారి అనుసంధానంతో పర్యవేక్షించాలని సూచించారు.చైల్డ్ ప్రొటెక్షన్ సెల్ బలోపేతం చేయాలని సూచించారు.

దివ్యాంగులకు సిఆర్సీ నెల్లూరు వారి ద్వారా అసెస్మెంట్ క్యాంపులు నిర్వహించి జిల్లాలో అవసరమైన వారికి కృత్రిమ అవయవాలు, ట్రై సైకిల్, బ్యాటరీ సైకిల్ అందించేలా చూడాలని, బ్యాటరీ ట్రై సైకిల్ ల అవసరమైనన్ని ప్రొక్యూర్ చేసి పంపిణీ కి చర్యలు చేపట్టాలని సూచించారు. సీనియర్ సిటిజన్స్ కార్డ్స్ మంజూరు ఎప్పటికప్పుడు ఇవ్వాలని, సీనియర్ సిటిజన్స్ చట్టాల అమలు పక్కాగా అమలు అయ్యేలా చూడాలని అన్నారు. ట్రాన్స్ జెండర్ లకు రేషన్ కార్డు, జాబ్ కార్డు అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సీనియర్ సిటిజన్, విభిన్న ప్రతిభావంతులకు సంబంధించిన నిర్దేశిత కమిటీ సమావేశాలు ఎప్పటికప్పుడు నిర్వహించాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బాల్య వివాహాల వలన అమ్మాయిల ఆరోగ్యం మరియు పుట్టే పిల్లలు ఎదుగుదల లేకుండా పుడతారని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలు పటిష్ఠంగా పని చేయాలని పిల్లలను తమ సొంత పిల్లలు లాగ చూసుకోవాలని అన్నారు. పలు ఖాళీలు పూరించామని, ఎప్పటికప్పుడు మార్గదర్శకాల మేరకు ఖాళీలు భర్తీ చేస్తామని తెలిపారు. సోక్ పిట్స్ నిర్మాణం నిర్ధేశాల మేరకు చేపడతామని తెలిపారు. పింక్ టాయిలెట్స్ లో పురోగతి చూస్తామని అన్నారు. నారావారి పల్లె పంచాయితీ పరిధిలో కేర్ అండ్ గ్రో వారి సహకారంతో అంగన్వాడి కేంద్రాల బలోపేతం కొరకు ఎంఓయు సిఎం గారి సమక్షంలో చేపట్టడం జరిగిందని మంచి ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. చిన్నారుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని, ప్రతి రూపాయి కూడా చిన్నారుల మెరుగైన ఆరోగ్యం, ఉజ్వల భవిత కోసం ఉపయోగించాలని కోరారు. ఎప్పటికప్పుడు పిల్లల ఎత్తు, బరువు కచ్చితంగా నమోదు చేయాలని, హెచ్చుతగ్గులు ఉన్న చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.

ఈ సమీక్ష సమావేశానికి ముందు మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో మదర్ ఫీడింగ్ సెంటర్ ను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ సూర్యకుమారి గారు జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్జేడీ స్త్రీ శిశు సంక్షేమ శాఖ రోహిణి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి వసంత బాయి,మహిళా డిఎస్పీ శ్రీలత, సహాయ సంచాలకులు విభిన్న ప్రతిభావంతులు మరియు సీనియర్ సిటిజన్స్, హిజ్రాల సంక్షేమ అధికారి శ్రీనివాస్, పలు నియోజక వర్గాల సిడిపీఓ లు, సూపర్వైజర్లు, తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుపతి స్మార్ట్ సిటీ పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయండి

**స్మార్ట్ సిటీ చైర్మన్, కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్**

తిరుపతిటౌన్,మార్చి 28,మనం న్యూస్ : స్మార్ట్ సిటీ నిధులతో తిరుపతి నగరంలో జరుగుతున్న పనుల్లో పెండింగ్ ఉన్న వాటిని సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. శుక్రవారం స్మార్ట్ సిటీ ఎం.డి,, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధ్యక్షతన స్మార్ట్ సిటీ 38 వ బోర్డు మీటింగ్ నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగింది. స్మార్ట్ సిటీ లో జరుగుతున్న అభివృద్ధి పనులను మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో బోర్డు డైరెక్టర్ లు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, ఇంజనీరింగ్ చీఫ్ మరియు ఇండిపెండెంట్ డైరెక్టర్లు డా.రామచంద్ర రెడ్డి, డా. రమాశ్రీ , డిల్లీ నుండి రవిచంద్ర, పాల్గొన్నారు. బోర్డు మీటింగ్ లో గత బోర్డు మీటింగ్ నిర్ణయాలు, అకౌంట్స్ గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో జరుతున్న అభివృద్ధి పనులు పెండింగ్ ఉన్నాయని వాటిని వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఐ ట్రిపుల్ సి ద్వారా నిరంతర పర్యవేక్షణ సాగేలా చూడాలని అన్నారు. నగరంలో సి సి కెమెరాల ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న వివిధ ప్రాజెక్ట్ ల పనులలో పురోగతిని అధికారులు ఎప్పటికపుడు పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ జి.ఎం. చంద్రమౌళి, ఈ.ఈ రవి, ఏఇకామ్ ప్రతినిధి బాలాజీ, డిఈ లు , స్మార్ట్ సిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో నూతన అంగన్వాడి కేంద్రాలను నిర్మించండి

**అంగన్వాడి భవనాల నిర్మాణానికి నిధులను మంజూరు చేయండి..**

**సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వం**

**1840 నూతన అంగన్వాడి కేంద్రాల ఏర్పాటుకు తక్షణ చర్యలు**

**30 కోట్ల రూపాయలను విడుదల చేసిన ఎన్డీఏ సర్కార్**

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు..**

చిత్తూరు (ఢిల్లీ): స్వర్ణాంధ్రా వైపు అడుగులేస్తున్న ఆంధ్రప్రదేశ్లో.., నూతనంగా అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసి.., ఏపీ సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటును అందించాలని.. కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఆయన విన్నపాన్ని మన్నించిన ఎన్డీఏ సర్కార్ తక్షణమే స్పందించి, ఆంధ్రప్రదేశ్లో నూతనంగా 1840 అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టిందని, ఇందుకుగాను 30 కోట్ల నిధులను వెంటనే విడుదల చేసినట్లు ఆయన తెలిపారు.ఢిల్లీ పార్లమెంటులో జరుగుతున్న బడ్జెట్ సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ..., శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో... ఆంధ్రప్రదేశ్లోని అంగన్వాడి కేంద్రాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలేంటని వివరణ కోరుతూనే.., ఏపీలో నూతనంగా నిర్మించబోయే అంగన్వాడి భవనాల నిర్మాణానికి నిధులను మంజూరు చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా 92 వేల అంగన్వాడి కేంద్రాలన్నాయని పేర్కొన్న ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., అప్గ్రేడేషన్ కోసం సగటు అంగన్వాడి కేంద్రాలలో సుమారు 6.5శాతం ఉందనీ.., ఈవిధంగా ఏపి విషయాన్ని పరిశీలిస్తే 5 శాతం వెనుక బడిన విషయాన్ని ఆయన కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. అదేసమయంలో ఆంధ్రప్రదేశ్లోని అంగన్వాడి కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కూడా అంతంత మాత్రమే ఉన్నాయనీ..,అక్కడ పనిచేసే సిబ్బంది చాలీచాలనీ జీతాలతో విధులను నిర్వర్తిస్తూ..,తమ గోడును ఎవ్వరికి చెప్పాలో తెలియక సతమతమవుతున్నారని, సిబ్బంది దుస్థితిని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశారాయన. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలించి, ఏపీలో అంగన్వాడి కేంద్రాల ఏర్పాటుకు సహకరించాలని ఆయన విన్నవించారు.

ఇందుకు యూనియన్ మినిస్టర్ సానుకూలంగా స్పందించారు.. ఆంధ్రప్రదేశ్కు సంబంధించి సుమారు 864 అంగన్వాడి కేంద్రాలు ఆమోదించబడ్డాయని సమాధానం ఇచ్చారు. మిషన్ ఫోషన్ ప్రారంభమైనప్పటి నుంచి %వీచీ=జు-ఊ% పథకం ఆధ్వర్యంలో నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పారు. అట్టడుగు ఆరోగ్య సంరక్షణ, మౌలిక సదుపాయాలను కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు.. అయితే %వీచీ=జు-ఊ% పథకం కింద ఆంధ్రప్రదేశ్ కు నిధులను విడుదల చేయలేదని వివరించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎన్డీఏ సర్కార్ కట్టుబడి ఉందని యూనియన్ మినిస్టర్ ఉద్ఘాటించారు.

అనంతరం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ.. తాను లోకసభలో.., సభ ముందుంచిన అంశాలను పరిగణనలోకి తీసుకొన్న కేంద్ర ప్రభుత్వం.. తక్షణం స్పందించడమే కాకుండా ఆంధ్రప్రదేశ్లో నూతనంగా అంగన్వాడీ కేంద్రాలను నిర్మించేందుకు సుముఖత వ్యక్తం చేసిందని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా నిధులను కూడా తక్షణం మంజూరు చేయడం ఎన్డీఏ సర్కార్ చిత్తశుద్ధికి నిదర్శనమని.. కొనియాడారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వానికి, ఆయన ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలిపారు.



## కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బోయకొండ గంగమ్మ

చౌడేపల్లి మార్చి 28 మనం న్యూస్: ఆంధ్ర రాష్ట్రము, చిత్తూరు జిల్లా, చౌడేపల్లి మండలము, దిగువపల్లి గ్రామములో ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానము నందు నేడు అనగా 28-03-2025న శుక్రవారము జరిగిన బహిరంగవేలముల యందు 1) భక్తాదులు సమర్పించుకొను తలనీలాలు సేకరించుకొను హక్కును శ్రీ %ఖ%. యాదగిరి, చిలకలూరి పేట వారు రూ. 24,60,000/-లకు, 2) కొండ పైన క్లాక్ రూము (సెల్ ఫోన్, లగేజీ మాత్రమే) నిర్వహించుకొను హక్కును శ్రీ %వీ%. బాలాజి, భవాని నగర్ వారు రూ. 18,20,000/-లకు, 3) పేపరు కవర్లు, బ్యాగులు విక్రయించుకొను హక్కును శ్రీ %జీ%. ఆదిశేషులు, బోయకొండ క్రాస్ వారు రూ. 6,60,000/-లకు, 4) పాదరక్షలు భద్రపరచుకొను హక్కును శ్రీ %ఖ%. రెడ్డెప్ప, %=.=%. కాలనీ వారు రూ. 2,40,000/-లకు, 5) కొండ క్రింద తాత్కాలిక అంగళ్ళ నిర్వహణ హక్కు హక్కులను రూ. %చీ%. మల్లికార్జున, కొలింపల్లి వారు రూ. 1,76,000/-లకు, 6) కొండ క్రింద దేవస్థాన స్థలములో దిగువపల్లె-బండ్లపై దారిలో 65 సెంట్ల స్థలంలో స్థలం శుభ్రము చేసుకొని అందులో యాత్రికుల నిమిత్తం వ్యాపారము నిర్వహించుకొను హక్కును శ్రీ %జీ%. హరిబాబు, భవాని నగర్ వారు రూ. 1,50,000/-లకు హెచ్చుపాటదారులుగా పాటను దక్కించుకొన్నారు. సదరు బహిరంగవేలము వలన్ నేడూ దేవస్థానమునకు రూ. 55,06,000/-లు ఆదాయము సమకూరినది. బహిరంగవేలము పర్యవేక్షణకు శ్రీ జీవ కారుణ్య అన్నదాన సమాజం, చిత్తూరు గ్రేడ్ - %××% కార్యనిర్వహణాధికారి శ్రీ %జ.=%. తిమ్మారెడ్డి గారు హాజరయినారు.

## బోయకొండ గంగమ్మకు రాహుకాల అభిషేకం.

చౌడేపల్లి మార్చ్ 28 మనం న్యూస్: శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు శుక్రవారం రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు ఉదయాన్నే అమ్మవారిని అర్చకులు వేద పండితులు వివిధ జలాధి పుష్పాలతో అభిషేకం ప్రత్యేక అలంకరణ గావించారు రాహుకాల సమయంలో అమ్మవారికి విశేష అభిషేకం నిర్వహించారు రాహుకాల అభిషేకంలో అధిక సంఖ్యలో దంపతులు హాజరయ్యారు అనంతరం పాత కళ్యాణ కట్టలో ఉచిత అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు అన్నదానానికి పలమనేరు కు చెందిన నవీన్ అతని మిత్రబృందం కూరగాయలను విరాళంగా అందించారు ఏకాంబరం ఆలయ అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు

## కలికిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా జి మాలతి నియామకం.

కలికిరి మార్చి 27 మనం న్యూస్ : కలికిరి మండలం పత్తేగడ గ్రామం తెల్లగుట్టపల్లి కి చెందిన టీడీపీ సీనియర్ నాయకురాలు, మాజీ జెడ్పీటీసీ జి. మాలతి కలికిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులయ్యారు ఈ మేరకు టీడీపీ అధిష్ఠానం నూతనంగా 47 మంది ని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ లు గా నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. ఈ చైర్మన్ ల జాబితాలో జి. మాలతీ చోటుదక్కించుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతంలో తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలకు అధిష్ఠానం గుర్తించిందని తెలిపారు. పదవి దక్కడం లో సహకరించిన నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కి రుణపడి ఉంటానని అన్నారు. ముఖ్యమత్రి చంద్రబాబునాయుడు కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, ఐటీ మంత్రి నారా లోకేష్ మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.

## అగ్ని ప్రమాదం.

చౌడేపల్లి మార్చి 28 మనం న్యూస్: అగ్ని ప్రమాదం సంభవించడంతో మామిడి తోట దగ్ధమైన సంఘటన చౌడేపల్లి మండలం పెద్దలకుంట్ల గ్రామ సమీపంలో చోటుచేసుకుంది చౌడేపల్లి కి చెందిన కడియాల మహేష్ బాబు, తవడ హరిబాబు ల కు చెందిన మామిడి తోట వద్దగల గుట్టకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో మంటలు చెలరేగి మామిడి తోట కంచ తోటలోని చెట్లు అగ్నికి ఆహుతి అయ్యాయి దాదాపుగా వంద మామిడి చేతులు అగ్నిప్రమాదానికి గురైనాయి దాదాపుగా రెండు లక్షల 50 వేల మేర నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు ఫైర్ స్టేషన్కు సమాచారం అందించడంతో ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను అదుపు చేశారు. ఫైర్ సిబ్బంది సుబ్రహ్మణ్యం లోకేష్ రెడ్డి కేశవ లు మంటలను అదుపు చేశారు

## నూతన తాసిల్దార్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు

వెదురు కుప్పం. మనం న్యూస్ మార్చి 28: దురుకుప్పం మండలం తాసిల్దార్ కార్యాలయంలో నూతనంగా నియమితులైన తాసిల్దార్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిసిన వెదురుకుప్పం మండలం టిడిపి నాయకులు అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి, క్లస్టరీ ఇంచార్జ్ , మాజీ ఎంపీటీసీ,మోహన్ మురళి,మునిచంద్రారెడ్డి, నరసింహయాదవ్,సర్పంచులు శ్రీనాథ్ రెడ్డి,అనుబ్బురాశి, మాజీ సర్పంచిలు రాజారెడ్డి, ఢిల్లీరెడ్డి,భాస్కర్ నాయుడు,మొగిలయ్య, నీటి సంఘం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, మండల నాయకులు వెంకటాద్రి నాయుడు, బి.ఎం.రవి,వరప్రసాద్,నాదమునిరెడ్డి,చంద్రబాబు రెడ్డి,నాగిరెడ్డి,జయరామ్ రెడ్డి,హేమశేఖర్ రెడ్డి,ధర్మారెడ్డి,మోహన్ రెడ్డి, చొక్కా మహేష్,కుమార్, విజయ నరసింహారెడ్డి,భాస్కర్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి,లోకనాథరెడ్డి దేవరాజురెడ్డి, రామకృష్ణారెడ్డి,జైరామరెడ్డి, నాగరాజా,మేఘనాథ్ రెడ్డి, శేఖర్ నాయుడు, ప్రసాద్,గోపాల్ శెట్టి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెతలు పాల్గొన్నారు.

## డిపో ప్రాంగణం ను పరిశీలించిన అనంతరం మంత్రి,చిత్తూరుశాసనసభ్యులు మొక్కలు నాటారు..

(చిత్తూరు,మార్చ్28,మనం న్యూస్):-చిత్తూరు ఆర్టీసీ డిపో -1కు సంబంధించిన వివరాలను ఆర్ ఎం జగదీష్ మంత్రికి వివరించారు..లి ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద,చుడా చైర్ పర్సన్ కటారి హేమలత,ఉప మేయర్ రాజేష్ రెడ్డి,వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సి ఆర్ రాజన్,మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, నాయకులు చల్లా బాబు, ఏ ఎస్ మనోహర్,గాంధీ, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి 43 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం: ఎంతిరుమలరెడ్డి.

**నేడు నెనూరులో ఎమ్మెల్యే పులివర్తి నానిచే టిడిపి జెండా ఆవిష్కరణ**

రామచంద్రపురం : మండలంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిద్దామని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పిలుపునిచ్చారు. ఆర్ సి పురం మండలంలోని నెనూరు గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించినట్లు మండల ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టిడిపి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) ముఖ్యఅతిథిగా హాజరై తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేయనున్నారని తెలిపారు. అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 50 శాతం రాయితీతో ప్రభుత్వం మంజూరు చేసిన వ్యవసాయ పనిముట్లను ఎమ్మెల్యే పులివర్తి నాని రైతులకు పంపిణీ చేస్తారన్నారు. ప్రతి గ్రామంలో టిడిపి నాయకులు కార్యకర్తలు 43వ టిడిపి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ జెండాను ఎగురు వేసే కార్యక్రమాన్ని అందరూ పాల్గొని వేడుకగా నిర్వహించాలన్నారు.

## క్రీడల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు**

తిరుపతి: క్రీడాకారులకు శాప్ అన్నివిధాలుగా అండగా ఉంటుందని, క్రీడల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించి రాష్ట్రఖ్యాతిని పెంచాలని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. తిరుపతికి చెందిన చెస్ గ్రాండ్ మాస్టర్ కార్తీక్ వెంకటరామన్ వారి తల్లిదండ్రులతో కలిసి తిరుపతిలోని డీఎస్ఏ కార్యాలయంలో శాప్ ఛైర్మన్ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్తీక్ వెంకటరామన్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన 61వ నేషనల్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచినట్లు వివరించారు. అనంతరం శాప్ ఛైర్మన్ ఆయనకు అభినందనలు తెలియజేస్తూ సత్కరించారు. శాప్ నుంచి రావాల్సిన ఆర్థికప్రోత్సాహకాల మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముందు శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోని మల్టీపర్పస్ హాలులో జరుగుతున్న రైఫిల్ షూటింగ్ రేంజ్ పనులను శాప్ ఛైర్మన్ పరిశీలించారు. ఏప్రిల్ 10వ తేదీలోపు ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి డీఎస్డీఓ సయ్యద్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం

ఏప్రిల్ 2వ తేదీన బుధవారం ఉదయం 9 గంటలకు విజయవాడ "తుమ్మలపల్లి కళాక్షేత్రంలో" జరగనున్న రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవీ ప్రమాణ స్వీకారం నేపథ్యంలో ఈరోజు తుమ్మలపల్లి కళాక్షేత్రాన్ని పరిశీలించడం జరిగింది.తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, యాదవ్ కార్పొరేషన్ ఛైర్మన్ నర్సింహ యాదవ్ గారితో కలిసి తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శాప్ ఛైర్మన్ రవినాయుడు, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూకాలమ్మ, టిడిపి సీనియర్ నాయకులు కృష్ణ యాదవ్, తిరుపతి పార్లమెంటు కార్యదర్శి యశ్వంత్ రెడ్డి మరియు కార్పొరేషన్ డైరెక్టర్స్.. నాగరాజ్ యాదవ్, మహేశ్ యాదవ్, మస్తాన్ యాదవ్, భాస్కర్ రావు, నాగేశ్వరరావు యాదవ్, జగదీశ్వర రావు యాదవ్. జరగనున్న రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవీ ప్రమాణ స్వీకారం నేపథ్యంలో ఈరోజు తుమ్మలపల్లి కళాక్షేత్రాన్ని పరిశీలించడం జరిగింది.

## ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలి

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన 7 మంది నిందితులకు ఒక్కొక్కరికి రూ.10,000/- ల చొప్పున మొత్తం రూ.70,000/- ల జరిమానా. ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలి. అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు.జిల్లా ఎస్పీ శ్రీ హర్షవర్ధన్ రాజు,ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణచారి, కేసుల వివరాలు వెల్లడించారు. తిరుపతి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన డ్రైవర్ల పై ట్రాఫిక్ పోలీసు వారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసి 7 మంది ముద్దాయిలను 4 వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు తిరుపతి నందు హాజరు పరచగా గౌరవ జడ్జి శ్రీ గ్రంధి శ్రీనివాస్ గారు ఒక్కొక్కరికి 10,000/- చొప్పున మొత్తం 7 మందికి 70,000/- జరిమానా తిరుపతి ట్రాఫిక్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ శ్రీ హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., గారు అభినందించినారు. తిరుపతి నగర ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండ బాధ్యత తో విధులు నిర్వర్తించాలని సూచించారు.

## చిత్తూరు నగరం లో సాంబయ్య కండ్రిగ లో రాత్రివేళల్లో గుట్టలను పేల్చివేస్తున్న గుర్తుతెలియని వ్యక్తులు



(చిత్తూరు,మార్చ్28,మనం న్యూస్);- నగరం లో నీ సాంబయ్య కండ్రిగ వెనుకవైపు న ఉన్న గుట్టలో రాత్రివేళల్లో పేలుళ్ల శబ్దాలతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని స్థానిక ప్రజలు పిర్యాదు చేశారు.ఇక్కడ నూతనంగా ఒక లేఅవుట్ వేసే వ్యక్తుల పనిగా స్థానికులు చెబుతున్నారు.దీనిపై సంబంధిత అధికారులు స్పందించాలని లేకపోతే గుట్టను చదునుచేసి మమల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు వాపోయారు.

## వెంకీస్ గ్రూప్ ఏ జి ఎం ను సత్కరించిన ఎమ్మెల్యే బొజ్జల.

శ్రీకాళహస్తి, మార్చి 28,మనం న్యూస్. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం రూఫ్ టాప్ వాటర్ లీకేజి పనులను మొత్తము వెంకీస్ గ్రూప్ (లార్డ్ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్) పూణే వారు సుమారు 5 కోట్ల రూపాయలతో డొనేషన్ పై ఉచితముగా పనులను పూర్తి చేశారు. రూఫ్ లీకేజీ పనులు మొత్తం పూర్తయిన సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వెంకీస్ గ్రూప్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ విశాల్, జామ్ వాల్ ఏ.ఎస్.ఐ రిటైర్డ్ ఢిల్లీ వారిని శేష వస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి చిత్రపటాన్ని తీర్థప్రసాదాలను అందజేశారు.

## పారిశుధ్య కార్మికుల కు నిత్యావసరాలు వితరణ గా అందజేసిన హమీజా బీ.

కలికిరి మార్చి 27 మనం న్యూస్ : కలికిరి పట్టణానికి చెందిన షేక్ హమీజా బీ గ్రామ పంచాయతీ లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు శుక్రవారం బియ్యం, బట్టలు, ఆర్థిక సహాయం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంజాన్ మాసం లో మహమ్మద్ ప్రవక్త ఆదేశానుసారం తన సంపాదన లో కొంత భాగం జకాత్ రూపంలో పేదలకు అందించడం తనకు ఆనందంగా ఉందని తెలిపారు. ఈ పండుగ ను పారిశుధ్య కార్మికులు ఆనందం గా జరుపుకోవాలని అల్లాహ్ ను ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## వైఎస్ఆర్సిపి ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడుకు సన్మానం

శ్రీకాళహస్తి, మార్చి 28,మనం న్యూస్.వైఎస్ఆర్సిపి ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడును శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులుఆధ్వర్యంలో వైసీపీ నాయకులు ఘనంగా సత్కరించారు. వాసుదేవ్ నాయుడుకు పుష్పమాలలు వేసి పూల కిరీటం అలంకరించి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోవి చంద్రయ్య నాయుడు, స్వర్ణ మూర్తి, భాస్కర్ ముదిరాజ్, చంద్రరాజు,దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యులు సాధనమున్న రాయల్,బుల్లెట్ జయశ్యామ్ మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, పట్టణ యువజన అధ్యక్షుడు శ్రీవారి సురేష్,వైయస్సార్సీపి నాయకుల బాల్ శెట్టి చంద్ర శేఖర్, కొల్లూరు హరినాథ్ నాయుడు, మని నాయుడు,పజిల్, ఆశ కిరణ్, వేలూరు రమేష్,కళ్యాణ్,విజయ్ కుమార్ రెడ్డి, ముని కుమార్, ప్రసాద్, ఈశ్వర్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

## సన్మాన సభను విజయవంతం చేద్దాం

### యాదవ సంఘం నాయకులు పిలుపు

తిరుపతి ప్రెస్ క్లబ్ మార్చ్ 28 మనం న్యూస్: రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా గొల్ల నరసింహ యాదవ్ ఎన్నికైన సందర్భంగా సన్మాన సభను విజయవంతం చేద్దామని యాదవ కుల సంఘ నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక ప్రెస్క్లబ్లో విలేకరుల సమావేశంలో శుక్రవారం యాదవ సంఘం తెలుగుదేశం పార్టీ నాయకులు మహేష్ యాదవ్ , హేమంత్ కుమార్ , భరణి , అశోక్ సామ్రాట్ , కట్ట జయరాం యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ గా తిరుపతికి చెందిన తెలుగుదేశం పార్టీ యాదవ కుల సంఘ నాయకులు గొల్ల నరసింహ యాదవ్ కు కు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గా ఇవ్వడం హర్షనీయమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అలాగే తెలుగుదేశం పార్టీకి బీసీల పట్ల తనకున్న అభిమానాన్ని వ్యక్తం చేసినందుకు కృతజ్ఞత అభివందనాలు తెలుపుతున్నామన్నారు, స్థానిక బాలాజీ కాలనీ వద్ద ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహం నుంచి భారీ ర్యాలీగా గాంధీ రోడ్డు మార్గంగా తుడా కార్యాలయం వెనకాల ఉన్న కచ్చిప్పి ఆడిటోరియంకు చేరుకుని భారీ సభను నిర్వహించి సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కూటమిన్ నాయకులు టిడిపి నాయకులు కార్యకర్తలు అలాగే యాదవ కుల సంఘ నాయకులు విజయవంతం చేయాలని తెలిపారు .

# ఖాకీ చొక్కా వేసుకొని రాజకీయాలు చేయకండి..!

### చట్టానికి మీరు అతీతులు కాదన్న విషయం గుర్తుపెట్టుకోండి

### జై జగన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్ధిల్లాలి అంటే కేసులు పెడతారా

### పోలీసులపై చంద్రగిరి వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఫైర్

తిరుపతి మార్చి 28మనం న్యూస్: పోలీసులు ఖాకి చొక్కా వేసుకొని రాజకీయాలు చేస్తున్నారు.. ఎవరినో తృప్తి పరచడానికి ఉద్యోగాలను పణంగా పెట్టి తప్పుడు కేసులు పెడుతున్నారు .... హైకోర్టు మొట్టికాయలు వేసిన పోలీసులు తీరు మారడం లేదు .... ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలిస్తే జై జగన్ అనకుండా ఇంకేం అనాలి అంటూ పోలీసు వ్యవస్థ పై చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మండిపడ్డారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలో ఆయన స్వగృహంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసులు రాజకీయ నాయకుల మెప్పుకోసం తమ ఉద్యోగాలు పణంగా పెట్టి పనిచేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. హైకోర్టు పోలీసులకు హెచ్చరికలు జారీ చేసి మీ పరిధిలో మీరు ఉండండి, మాకు బిపి వస్తుంది, పౌర హక్కులు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపిన పోలీసుల తీరు మారడం లేదన్నారు. తిరుపతి రూరల్ మండలంలో ఎంపీపీ ఎన్నికలు జరిగాయి, 37 మంది ఎంపీటీసీలు ఉంటే 33 మంది ఎంపీటీసీలు వైఎస్సార్ సీపీకి మద్దతుగా నిలబడి ఒకే మాటపై ఉండి ఎంపీపీని గెలిపించుకున్నారని ఆయన వెల్లడించారు. మీకు ఎంపీపీ, మీకు ఎంపీపీ అంటూ అధికార పార్టీ నాయకులు ఎంపీటీసీలను ప్రలోభాలు పెట్టిన ఎవరు తలగకుండా వైఎస్ఆర్సిపీ ఎంపిక చేసిన అభ్యర్థిని బలపరిచారన్నారు. ఎన్నికల అనంతరం ఏ పార్టీ అయినా విజయోత్సవాలు చేసుకోవడం ఆనవాయితీ. టపాకాయలు కాల్చి, జై జగన్, జై జై జగన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తే శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని, కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. ఎఫ్ఐఆర్ లో సైతం జై జగన్, జై జై జగన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్ధిల్లాలి అని రాయడం పోలీసులు రాజకీయ నాయకులకు తొత్తులుగా ఎలా పనిచేస్తున్నారో అర్థమవుతుందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలిస్తే జై జగన్ అనకుండా ఇంకేం అనాలి అంటూ ఆయన పోలీసులను ప్రశ్నించారు. ఇంతగా పోలీసు వ్యవస్థ దిగజారితోందని, తాము ఊహించలేదని కచ్చితంగా మూల్యం చెల్లించుకుంటారని ఆయన హెచ్చరించారు. ఈరోజు అధికార పార్టీ నాయకులు నేరుగా మాతో రాజకీయం చేయడం లేదని, పోలీసు అధికారులను ముందర పెట్టుకొని, అధికార పార్టీ నాయకుల మెప్పుకోసం మమల్ని కాల్చేందుకు సిద్ధపడుతున్నారని ఆయన విమర్శించారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని, పోలీసుల తీరుతో పోలీసు వ్యవస్థకే చెడ్డపేరు వస్తుందని ఆయన తెలిపారు. చిన్నప్పటి నుంచి నాన్న డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని చూస్తూ పెరిగామని, నాన్న పై ఎన్నో కేసులు పెట్టారని జైలు బయట క్యారీ ఎత్తుకొని నిలబడ్డామని ఆయన గుర్తు చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటికి నాపై నాలుగు కేసులు పెట్టారని, మరో 40 కేసులైన భయపడే ప్రసక్తే లేదని, ఇదే విధంగా ముందుకు వెళ్తామని ఆయన పోలీసులను హెచ్చరించారు. ఇలాగే తప్పుడు కేసులు పెడితే పార్టీ కార్యకర్తలతో ఎస్పీ ఆఫీసును ముట్టడిస్తామని, ముఖ్యమంత్రి, మంత్రులు వచ్చిన నిరసనలు తెలియజేస్తామన్నారు. ఈవిలేఖరుల సమావేశంలో తిరుపతి రూరల్ యంపిపి మూలం చంద్రమోహన్ రెడ్డి, పాకాల మండలపార్టి అధ్యక్షులు నంగా నరేష్ రెడ్డి,మాధవరెడ్డి,కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, కేశవులు,ఓబుల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పాడి పశువుల ఎద క్రమబద్ధీకరణ పై అవగాహన కార్యక్రమం...

### ముఖ్య అతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరు...



చంద్రగిరి, మార్చి 28 మనం న్యూస్: చంద్రగిరి మండలం, నారావారిపల్లెలో క్లస్టర్ ఏరియా నందు పాడి పశువులలో ఎద క్రమబద్ధీకరణ పథకము అమలు గురించి పాడి రైతులకు అవగాహన కార్యక్రమానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పశుసంవర్ధక శాఖ అధికారులు, కూటమి నాయకులు ఎమ్మెల్యే కు శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం చేతికి అందించి ఘనస్వాగతం పలికారు. పాడి పశువులలో ఎద క్రమబద్ధీకరణ పథకము అమలు గురించి పాడి రైతులకు అవగాహన కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన పశువులతో అధిక పాల ఉత్పత్తితో అధిక ఆదాయం లభిస్తుందని పశువులకు ఏదైనా సమస్యలు ఉంటే ప్రతిరోజు వాటిని పరీక్షలు చేసి ఉచిత టీకాలు, మెరుగైన కృత్రిమ గర్భధారణ సేవలు సబ్సిడీ పై మేత, ఆహార పదార్థాల పంపిణీలతో పాటు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని పశుసంవర్ధక శాఖ అధికారులు పాడి రైతులకు పథకంపై వివరణ ఇచ్చారు. రైతులు ఈ పథకాలను మరింత ఉపయోగించుకుని, పాల ఉత్పత్తి పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాడి రైతుల అభివృద్ధికి, పాల ఉత్పత్తి పెంపుకు పాడి పశువుల ఎద క్రమబద్ధీకరణ (బ్రీడింగ్) పథకం ఎంతో కీలకమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. స్థానికంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని, ఈ పథకాలను రైతులు సమర్థంగా ఉపయోగించుకోవాలని సూచించారు. పాల ఉత్పత్తిని మెరుగుపరిచే ఈ పథకంతో రైతులకు ఆర్థికంగా లాభం కలుగుతుందని ఆయన అన్నారు. రంగంపేట నుంచి భీమవరం వరకు 103 గోకులం షెడ్డు ఏర్పాటుకు 2 కోట్ల 26 లక్షలు శాంక్షన్ చేసినట్లు, 55 ఆవుల లోన్లకు గాను 75 లక్షలు శాంక్షన్ చేసినట్లు, పశువులకు వాటర్ స్టోరేజ్ కొరకు తొట్టెలు 22 లక్షల 50 వేల రూపాయలతో నిర్మాణం పూర్తి చేయనున్నట్లు, పశు బీమా పథకం ద్వారా 1,124 పశువులకు 3 కోట్ల 37 లక్షల 20 వేల రూపాయలతో పశు నష్ట బీమా పథకం ద్వారా పశువులకు ఇన్సూరెన్స్ చేయించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని, రైతులకు ఉచితంగా లభించే పశు వైద్య సేవలు, కృత్రిమ గర్భధారణ, పోషకాహార పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి పశుసంవర్ధక శాఖ అధికారులు, ఎంపీడీవో, ఎంఆర్ఓ, రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# నారావారిపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగులకు ఉచిత భోజన సరఫరా ...

### ప్రభుత్వ వైద్య సంస్థల్లో శుద్ధమైన తగునీరు, ఉచిత భోజనం, నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం...

### ప్రారంభించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని...

చంద్రగిరి, మార్చి 28 మనం న్యూస్: చంద్రగిరి మండలం, నారావారిపల్లి ప్రభుత్వ వైద్యసంస్థల్లో చికిత్స పొందుతున్న రోగులకు మెరుగైన సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం నూతన కార్యక్రమాలను అమలు చేస్తోంది. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నానికి వైద్యులు, కూటమి నాయకులు ఘనస్వాగతం పలికారు. వైద్యులకు నమస్కరిస్తూ పేరుపేరునా పరిచయం చేసుకొని పలకరిస్తూ ఎమ్మెల్యే ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో భాగంగా నారావారిపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో మినరల్ వాటర్ ప్లాంట్ ను, తరువాత రోగులకు ఉచిత భోజన సౌకర్యాన్ని శుక్రవారం ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య సంస్థల్లో శుద్ధమైన తగునీరు, ఉచిత భోజనం, నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. శుద్ధమైన త్రాగునీరు అందుబాటులో లేకపోతే రోగులకు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. అందుకే ఈ మినరల్ వాటర్ సరఫరా ద్వారా రోగులకు సురక్షితమైన నీరు అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పేద మరియు అణగారిన వర్గాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం. రోగులకు పోషకాహారాన్ని అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఉద్దేశంతో ఈ ఉచిత భోజన పథకాన్ని అమలు చేస్తున్నాం అని అన్నారు. ఈ పథకంలో భాగంగా ఆసుపత్రిలో చేరిన రోగులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం పూర్తిగా ఉచితంగా అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు ఉచిత భోజనం, మినరల్ వాటర్ సరఫరా పథకాలకు మంచి స్పందన చూపుతున్నారు. "ఈ సదుపాయాలతో మేము ఆర్థికంగా కొంత ఉపశమనం పొందుతున్నాం. పోషకాహార భోజనం అందడం ఆరోగ్యంగా ఉండేందుకు సహాయపడుతుంది" అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం పేద, మధ్యతరగతి రోగులకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని వైద్య నిపుణులు పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేయాలని కోరారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు ఈ సదుపాయాన్ని స్వాగతిస్తూ, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లి నేని సుబ్రహ్మణ్యం నాయుడు, గౌస్ బాషా రమేష్ రెడ్డి రాజులు గారి వినోద్ కుమార్ రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సిద్ధార్థలోహ్యాక్ పేస్ట్ 2025 వేడుకలు

### మార్చ్ 28మనం న్యూస్ నారాయణవనం



సిద్ధార్థ ఇంజనీరింగ్ సంస్థలు హ్యాక్ ఫెస్ట్ (24 గంటల్లో కంప్యూటర్ సాఫ్ట్ వేర్ ప్రాబ్లం ను ఎలా సాల్వ్ చేయాలో) కాంపిటీషన్ కండక్ట్ చేశారు. ఈ కార్యక్రమానికి మొత్తం 14 కళాశాల నుండి 420 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఆడిటోరియంలో గురువారం మధ్యాహ్నం 12 గంటలకు కళాశాల చైర్మన్ అశోక్ రాజు ప్రారంభించారు.ఈ ప్రోగ్రాం గురువారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమై శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల వరకు 24 గంటలు నాన్ స్టాప్ గా జరిగింది. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఎక్స్ పర్ట్స్ ప్రాబ్లమ్స్ తయారుచేసి విద్యార్థులకు ఇవ్వగా వాళ్లు 24 గంటల్లో సొల్యూషన్ కనుగొన్నారు. వీరికి జడ్జిలుగా ఆర్టిఫిషియల్ అండ్ డేటా ఇంజనీర్ బెంగళూరు చంద్రశేఖర్, కేక సంస్థ తిరుపతి పకీరప్ప అండ్ కుమార్ మరియు ప్రొఫెసర్ ఆర్ జి కుమార్, శ్రీధర్, ప్రియదర్శిని, బసవరాజ్ లు వ్యవహరించారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ నరసవరాజు మాట్లాడుతూ ఈ సిద్ధార్థ హ్యాక్ ఫెస్ట్ హాజరైన అందరికీ అభినందనలు తెలియజేస్తూ మరియు ప్రాబ్లమ్స్ ను ఎంత తొందరగా సాల్వ్ చేయాలో కమ్యూనికేషన్ స్కిల్స్ గ్రూపులుగా ఏర్పడి (టీం మేనేజ్మెంట్) ప్రోగ్రాం కోడ్ రాయడం అలవరుచుకున్నారని అలాగే హ్యాక్ పేస్ట్ లో గెలుపొందిన వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. మొదటి బహుమతి విజయవాడకు చెందిన వి ఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు లోకేష్,వివేక్ రెడ్డి, బాల రాజేందర్ రెడ్డి, 25వేలు రూపాయలు నగదు బహుమతి అందుకున్నారు. అలాగే ద్వితీయ బహుమతి మదనపల్లికి చెందిన మేట్స్ కళాశాల విద్యార్థులు బాలాజీ, రెడ్డి ప్రసన్న లకు15వేలు రూపాయలు తృతీయ బహుమతి సిద్ధార్థ విద్యార్థులు చందు, ప్రతాప్, జగదీష్, హితీస్( సైటెక్ )లకు పదివేల రూపాయలునగదు బహుమతి అందుకున్నారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన వందమంది విద్యార్థులకు 100 డొమెయేన్ సాఫ్ట్ వేర్సంవత్సరం పాటు ఉచితంగా ఇస్తామని తెలిపారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో చార్మినార్ అశోక రాజుతో పాటు కళాశాలప్రిన్సిపాల్స్ చంద్రశేఖర్ రెడ్డి, జనార్దన్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ గోపీనాథ్, సిఎస్ ఈ, హెచ్ ఓ డి,మనివాసగం, మల్లిగ, హెచ్ ఓడి లు, అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.